తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శుక్రవారం 01-03-2024 | పేజీల్-12

# 2లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం

## బిఆర్ఎస్ ఒక్క ఎంపి సీటు గెలవకుండా చేస్తాం
## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

భద్రాద్రి కొత్తగూడెం,ఫిబ్రవరి29: మూడు నెలల్లో 25 వేల ఉద్యోగాలు, మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ వేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం, పేపర్ లీకేజీలు లేని పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ వైఖరిని ప్రజలు అసహ్యించు కుంటున్నారని.. పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటును గెలవనీయబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి  హెచ్చరించారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి తీరుతామని.. ఇది దొరల ప్రభుత్వం కాదు.. ఇందిరమ్మ రాజ్యం అన్నారు. గురువారం నాడు

మిగతా 4లో..



## భద్రాద్రి రామాలయంలో
# భారీ మోసం

### 18 లక్షల నగదును పక్కదారి పట్టించిన ఘనుడు

భద్రాద్రి కొత్తగూడెంఫిబ్రవరి29: భద్రాద్రి రామాలయంలో భారీ మోసం వెలుగుచూసింది. ఆలయంలో కీలక బాధ్యతలు నిర్వర్తించే అధికారి చేసిన అవినీతి దందా ఆలస్యంగా బయటపడింది. మూడేళ్ల క్రితం సత్రం నిర్మాణానికి దాతలు రూ.18 లక్షల నగదును ఆలయానికి ఇచ్చారు. అయితే ఆ నిధులను సదరు ఉద్యోగి పక్కదారి పట్టించారు. భద్రాద్రి రామాలయం వద్ద గల సౌమిత్రి సదనం పక్కన నిర్మిస్తున్న సత్రానికి గత మూడేళ్ల క్రితం హైదరాబాద్‌కు చెందిన దాతలు రూ.18 లక్షలు

మిగతా 2లో..

# కార్పోరేటర్ల భర్తల భూదందా!!

### వివాదాలు సృష్టించి డబ్బులు దండుకునే యత్నం
## ముగ్గురిని అరెస్ట్‌చేసిన పోలీసులు

కరీంనగర్,ఫిబ్రవరి29: కరీంనగర్ పట్టణంలో భూవివాదాలు సృష్టించి, అక్రమ వసూళ్లకు పాల్పడిన కేసులో పోలీసులు మరో ముగ్గురు కార్పొరేటర్ల భర్తలను అరెస్ట్ చేశారు. ఇదే కేసులో ఇద్దరు పరారీలో ఉన్నారు. బుధవారం అరెస్టయిన వారిలో 25 డివిజన్ కిసాన్ నగర్ కార్పొరేటర్ సరిత భర్త ఎడ్ల అశోక్, రెండో డివిజన్ తీగలగుట్టపల్లి కార్పొరేటర్ లావణ్య భర్త కాశెట్టి శ్రీనివాస్, 20వ డివిజన్ ఆర్టీసీ కాలనీ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి భర్త తుల బాలయ్య ఉన్నారు. పోలీసుల కథనం ప్రకారం..కరీంనగర్ వివేకానందపురికి చెందిన గవర్నమెంట్ టీచర్ మామిడి రవీందర్ రెడ్డి తీగలగుట్టపల్లి శివారులోని సర్వే నెంబర్ 240/లో గోపడి సుగుణమ్మ, గోపడి రాజుకు చెందిన 2.14 ఎకరాల నుంచి 744 గజాల భూమిని 2004లో కొనుగోలు చేశాడు. ఇదే భూమి నుంచి మూల అరుణాదేవి 1.20 గుంటలు,

మిగతా 2లో..

## కాంగ్రెస్, బిఆర్ఎస్
# వాటర్‌వార్

### నేడు మేడిగడ్డకు బిఆర్ఎస్ నేతలు
### పాలమూరుకు కాంగ్రెస్ నేతలు
## పరస్పర విమర్శలతో రాజకీయ వేడి

హైదరాబాద్,ఫిబ్రవరి29: తెలంగాణలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య వాటర్ వార్ పీక్ స్టేజ్‌కి వెళ్లింది. కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలపై బీఆర్ఎస్‌ను టార్గెట్‌గా చేసుకొని కాంగ్రెస్ విమర్శలు చేస్తోంది. ఇప్పుడు అదే ప్రాజెక్టును ఆయుధంగా చేసుకొని హస్తం పార్టీపై బిఆర్ఎస్ కౌంటర్ అటాక్ ప్రారంభించింది. ఇందులో భాగంగా మార్చి 1 నుంచి చలో మేడిగడ్డ కార్యక్రమానికి పిలుపునిచ్చిన బీఆర్ఎస్.. కాళేశ్వరం సమగ్ర స్వరూపాన్ని ప్రజలకు తెలియజెప్పే ప్రయత్నాలు ప్రారంభించింది. శుక్రవారం ఏడు బస్సుల్లో 150 మంది నేతలు మేడిగడ్డకు వెళ్లనున్నారు. అదేరోజు సాయంత్రం మేడిగడ్డ వద్ద కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరంను ప్రభుత్వం

మిగతా 2లో..

## తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన ఉష్ణోగ్రతలు

### సాధారణంగా కంటే మూడు డిగ్రీల అధికం

హైదరాబాద్,ఫిబ్రవరి29: తెలంగాణ, ఏపీలో ఎండల తీవ్రత పెరుగుతోందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. రాష్ట్రాల్లో సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వెల్లడించారు. ఇక మధ్యాహ్న సమయంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. ఏపీలోని పలు జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రత 33 డిగ్రీలుగా నమోదయ్యే అవకాశం ఉంది. కాగా.. రాత్రి సమయంలో

మిగతా 2లో..



## బస్తీవాసుల సమస్యల పరిష్కారానికి
# కృషి చేస్తా

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి29: బస్తీవాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన నాంపల్లి నియోజకవర్గంలో పర్యటించారు. లకిడీకపూల్, ఆసిఫ్ నగర్, కుమ్మరివాడి, మెహదీపట్నం జిభాబాగ్ లో పవర్ బోర్ లను ప్రారంభించారు. హొటల్ నీలోఫర్ టీ తాగిన కేంద్రమంత్రి ,.. కుండల తయారీనీ పరిశీలించిన కిషన్ రెడ్డి.. లకిడీకపూల్, ఆసిఫ్ నగర్ నీలోఫర్ హొటల్ ముందు పవర్ బోర్ ను ప్రారంభించారు. అనంతరం స్థానిక నరసింహ స్వామి టెంపుల్ లో స్వామి వారిని దర్శించుకున్నారు. తర్వాత స్థానిక నాయకులతో కలిసి "హొటల్ నీలోఫర్ లో టీ" తాగారు. అనంతరం కుమ్మరివాడిలో పవర్ బోర్ ను ప్రారంభించారు. అక్కడ కుండలను తయారు చేస్తున్న స్థానిక కుమ్మరులతో మాట్లాడారు. కుండల తయారుచేసె విధానాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా వారు అప్పటికప్పుడు కుండలను తయారు చేసి కేంద్రమంత్రికి చూపించారు. ఈ సందర్బంగా వారు తయారు చేసిన మట్టి వాటర్ బాటిల్ ను కొనుగోలు చేసి ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా మంత్రి దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మెహదీపట్నం జిబాగ్ బస్తీల్లో పవర్ బోర్ లను ప్రారంభించారు. ఈ సందర్బంగా పాతబస్తీపై గత బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు వివక్ష చూపిస్తున్నాయని అన్నారు . రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు.





# సెల్యూట్ రక్షకభటుడా..

### రైతును 2 కిలోమీటర్లు మోసిన కానిస్టేబుల్

హైదరాబాద్,ఫిబ్రవరి29: కరీంనగర్ జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్ ఓ రైతును ప్రాణాలు కాపాడిన తీరుపై ప్రశంసల జల్లు కురిపిస్తుంది. విధుల్లో వున్న కానిస్టేబుల్ కు ఓ రైతు పురుగుల మందు తాగడంలో స్థానికుల పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనాస్థలికి చేరుకున్న కానిస్టేబుల్.. రైతును భుజాలపై వేసుకుని రెండు కిలోమీటర్లు నడిచి ప్రాణాలు కాపాడాడు.. ఈఘటనతో కానిస్టేబుల్ పై ప్రశంసలు

మిగతా 2లో..

## 2లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం

మొదటిపేజీ తరువాయి..

కొత్తగూడెంలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ...ఇందిరమ్మ రాజ్యంలో గత ప్రభుత్వ దోపిడీ, దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేశామని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీల్లో 4 హామీలను అమల్లోకి తీసుకువచ్చామని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి హామీలో భాగంగా ఉచిత బస్సు, రూ.10 లక్షల మెడికల్ బీమా, రూ.500 గ్యాస్, రూ.200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు గత ప్రభుత్వాల వైఫల్యాలపై శ్వేతపత్రాల్లో అసెంబ్లీ సాక్షిగా గత ప్రభుత్వ అవినీతిని బహిరంగ పరిచామని అన్నారు. తాము కాళేశ్వరం వెళ్తే కేసీఆర్ దుర్భాషలాడారని.. ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు ఎందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు. ప్రజలకు నిత్యం సీఎం సహా ప్రతి మంత్రి అందుబాటులో ఉంటామని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ నుంచి పోటీ చేస్తారని.. ప్రధాని పదవి చేపడతారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## సెల్యూట్ రక్షకభటుడా..

మొదటిపేజీ తరువాయి..

వెల్లువెత్తుతున్నాయి. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం భేతిగల్‌కు చెందిన కుర్ర సురేష్ బుధవారం ఇంట్లో గొడవపడి తన పొలానికి వచ్చాడు. జీవితంలో విసుగుచెందిన రైతు తన పొలంలోనే పురుగుల మందు తాగాడు. అక్కడున్నవారు గమనించి 100కు సమాచారం అందించగా.. వెంటనే బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్ జయపాల్, హోంగార్డు కిన్నెర సంపత్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అయింతే.. అప్పటికే సురేష్ అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. అంబులెన్స్ కు కాల్ చేసి అది వచ్చి తీసుకునే వెళ్లే సరికి రైతు ప్రాణాలు మిగలవని భావించి.. వెంటనే కానిస్టేబుల్ జయపాల్ అతడిని భుజాన వేసుకుని పొలాల మీదుగా 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామానికి తీసుకొచ్చి కుటుంబ సభ్యుల సాయంతో జమ్మికుంట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రైతు సురేష్ కు వైద్యులు వెంటనే వైద్యం అందించారు. ప్రస్తుతం సురేష్ ఆరోగ్యం నిలకడగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. సకాలంలో సురేష్ ను కాపాడిన బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్, ఇతర సిబ్బందిని పోలీసు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు అభినందించారు. జయపాల్ పై ప్రశంసల వర్షం కురుస్తోంది. సురేష్ ప్రాణాలు కాపాడినందుకు కుటుంబ సభ్యులు జయపాల్ ను కాల్లుపట్టుకుని కృతజ్ఞతలు తెలిపి, కన్నీరుమున్నీరుగా విలపించారు.

## తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన ఉష్ణోగ్రతలు

మొదటిపేజీ తరువాయి..

ఉష్ణోగ్రతలు 22 డిగ్రీలకు చేరుకునే అవకాశం ఉంది. పగటిపూట వాతావరణం పొడిగా ఉంటుందని, ఎండ తీవ్రత క్రమంగా పెరుగుతుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో ఎండలు రోజురోజుకూ ముదురుతున్నాయి. మార్చి ప్రారంభం కాకుండానే ఉష్ణోగ్రతలు పెరుగుతూనే ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు దాదాపు 4 డిగ్రీల మేర పెరిగినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు 32 నుంచి 37 డిగ్రీల మధ్య నమోదవుతున్నాయని పేర్కొంది.ఇక రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత భారీగా పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. కానీ రాత్రి ఉష్ణోగ్రతలు 20 డిగ్రీలుగా నమోదవుతున్నాయి. మార్చి నెలలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గతేడాదిలాగే వడగాల్పుల ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలంగాణ రాత్రిపూట చల్లగా ఉన్నప్పటికీ పగటిపూట వేడిగా ఉంటుంది. గతేడాది ఇదే సమయానికి 15-20 డిగ్రీలు నమోదవగా%ా% ఈసారి 32 డిగ్రీలు దాటింది. దీంతో ఏప్రిల్, మే నెలల్లో ఎండలు మండిపోతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది సూర్య గతంలో ఎన్నడూ లేని రికార్డులను బద్దలు కొట్టాడు. విపరీతమైన వేడి కారణంగా ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ ఏడాది కూడా అదే స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో వారు ఆందోళన చెందుతున్నారు.

## కార్పొరేటర్ల భర్తల భూదందా!!

మొదటిపేజీ తరువాయి..

ఎన్నం రాజిరెడ్డి 20 గుంటల భూమిని కొనుగోలు చేశారు. రవీందర్ రెడ్డి 2017లో గ్రామ పంచాయతీ నుంచి పర్మిషన్ తీసుకుని తన హద్దుల్లో ప్రహరీ, షెడ్డును నిర్మించుకున్నాడు. అరుణాదేవి తన భూమిని 26 ఎ÷-లాట్లుగా చేసి ఇతరులకు అమ్మేసింది. ఈ ఎ÷-లాట్లు కొనుగోలు చేసిన వారంతా ఇతర జిల్లావాసులని గ్రహించిన రెండో డివిజన్ కార్పొరేటర్ భర్త కాశెట్టి శ్రీనివాస్.. ఎలాగైనా భూ వివాదం సృష్టించి, యజమానులను బెదిరించి వసూళ్లకు పాల్పడాలని భావించాడు. బాలయ్య, అశోక్ తో కలిసి రవీందర్ రెడ్డిని బెదిరించారు. ఒక్కో ఎ÷-లాటుకు రూ.3 లక్షల చొప్పున ఇవ్వాలని, లేదంటే సదరు భూమిని శ్మశాన వాటికగా మారుస్తామని చెప్పారు. డబ్బు ఇవ్వకపోవడంతో ఆ భూమికి వెళ్లే 40 ఫీట్ల రోడ్డులోని హనుమాన్ నగర్, కిసాన్ నగర్, చంద్రపురి కాలనీ వాసులను పురిగొల్పారు. భూమిని స్మశాన వాటికగా ఉపయోగించేలా ప్రోత్సహించారు. 2019 జనవరిలో ఎడ్ల అశోక్, మాజీ వార్డ్ మెంబర్ అల్లిబిల్లి నగేశ్ కలిసి రవీందర్ రెడ్డి నిర్మించిన గోడ, షెడ్ ను జేసీబీ ద్వారా కూల్చివేశారు. అంతేగాక ఇది ప్రభుత్వ భూమి అని బెదిరింపులకు పాల్పడ్డారు. విధిలేని పరిస్థితుల్లో మామిడి రవీందర్ రెడ్డి, గాలిపల్లి రాజమౌళి, ఏలేటి రఘుపతి రెడ్డి అనే ముగ్గురు బాధితులు తలా రూ.లక్ష చొప్పున ఎడ్ల అశోక్ కు ముట్ట చెప్పారు. మిగతావారు డబ్బు ఇవ్వకపోవడంతో 2020 నవంబర్, డిసెంబర్ లో ఖాళీ ఎ÷-లాట్లలో శవాల దహన సంస్కారాలు నిర్వహించారు. శివరాత్రి సమ్మయ్య జేసీబీతో వారి భూమికి వెళ్లేదారిలో అక్రమంగా గుంతలు తీయించారు. అది ప్రభుత్వభూమి అని బెదిరింపులకు దిగారు. బాధితులు ప్రభుత్వ సర్వేయర్‌తో సర్వే నిర్వహించగా, అది ప్రభుత్వ భూమి కాదని ప్రైవేటు భూమిని తేలింది. ఈ క్రమంలో మామిడి రవీందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి కార్పొరేటర్ల భర్తలు ఎడ్ల అశోక్, కాశెట్టి శ్రీనివాస్, తుల బాలయ్యను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. శివరాత్రి సమ్మయ్య, అల్లిబిల్లి నగేశ్ పరారీలో ఉన్నారు

## భద్రాద్రి రామాలయంలో భారీ మోసం

మొదటిపేజీ తరువాయి..

విరాళంగా అందజేశారు. రూ.18 లక్షలకు సంబంధించిన రసీదులు ఇవ్వాలని పలుమార్లు వారు అడిగినా ఆ కీలక అధికారి నుంచి సరైన సమాధానం రాలేదు. భయపడిన అధికారి వెంటనే నగదును తీసుకువచ్చి దాతలకు ఇచ్చేందుకు ప్రయత్నించారు. ఈ విషయాన్ని భద్రాద్రి ఆలయ ఈవో రమాదేవికి దాతలు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటపడింది. దాంతో ఆ కీలక అధికారిపై ఈవో చర్యలు చేపట్టారని సమాచారం. ఈ విషయంపై ఈవో రమాదేవి మీడియాకు వివరాలు వెల్లడించారు. దాతలు విరాళం విషయంపై తనకు ఫిర్యాదు చేశారని.. అయితే డబ్బులను ఎవరికి అందజేశారో చెప్పలేదని ఆలయ ఈవో రమాదేవి అన్నారు. విరాళం పక్కదారి పట్టిన విషయం తన దృష్టికి రావడంతో సదరు అధికారి పైసలను డోనర్స్‌కు తిరిగి చెల్లించారు. రామాలయం ప్రతిష్ఠ దెబ్బతీసే ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయంపై దేవాదాయ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తానని ఆలయ ఈవో రమాదేవి తెలిపారు.

## బిజెపిలో చేరిన నాగర్ కర్నూల్ సిట్టింగ్ ఎంపీ రాములు

– బిజేపి పార్టీ లొ చేరిన రాములు కుమారుడు భరత్ ప్రసాద్, లోక్నాథ్ రెడ్డి, జక్కా రఘునందన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి

మహబూబ్ నగర్ ఫిబ్రవరి 29 ( ప్రజా జ్యోతి బ్యూరో ) న్యూఢిల్లీ బిజెపి జాతీయ కార్యాలయంలో గురు వారం కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్,




జాతీయ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర బిజెపి ఇంచార్జ్ తరుణ్ చుగ్, డాక్టర్ కె లక్ష్మణ్ బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు మరియు డీకే అరుణ బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు ల సమక్షంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు పోతుగంటి రాములు మరియు కల్వకుర్తి జడ్పిటిసి పోతుగంటి భరత్ ప్రసాద్ మరియు వనపర్తి జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి మరియు డిసిసిబి డైరెక్టర్ జక్కా రఘునందన్ రెడ్డి , పురుషోత్తం రెడ్డిలను బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎంపీ రాములు మాట్లాడుతూ బీజేపీలో చేరడం సంతోషంగా ఉందని దేశానికి సేవ చేయాలని భరత్ ప్రసాద్ రాజకీయాల్లోకి వచ్చారన్నారు. యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోంది అదేవిధంగా నా నియోజకవర్గ అభివృద్ధి చెందలన్న ఉద్దేశంతో, ఎస్సి వర్గీకరణ కోసం, దళిత వర్గాలకు న్యాయం చేకూరుతుందని బీజేపీలో చేరానన్నారు. ఏ పార్టీలో ఉన్నా ప్రజా సేవ, అభివృద్ధి నాకు ముఖ్యం అని మోడీ నాయకత్వంలో పనిచేయాలని బీజేపీలో చేరా ఎవరిని విమర్శించడానికి కాదన్నారు. మోడీ నాయకత్వ పాలనను గ్రామ గ్రామానికి తీసుకెళ్తానని, తక్కువ మాట్లాడుతా..ఎక్కువ పనిచేస్తానన్నారు.

## కేంద్రంలో మూడోసారి మోడీ ప్రభుత్వం

బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్

దేవరకద్ర, ఫిబ్రవరి 29 (ప్రజాజ్యోతి) రానున్న పార్లమెంట్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ మూడోసారి విజయం సాధించి కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో





ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన అడ్డాకుల మండలంలోని కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం ఉదయం స్వామివారికి అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ఎంతో పురోగమించిందని, ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. 370 ఆర్టికల్, త్రిబుల్ తలాక్ రద్దు చేయడం, అయోధ్యలో రామ మందిరం నిర్మాణంతో పాటు బాలరాముడి విగ్రహాన్ని ప్రతిష్టించడం, కరోనా సమయంలో వ్యాక్సిన్ తయారుచేసి ప్రపంచ దేశాలకు ఎగుమతి చేయటం, ఎన్నో నూతన రైల్వే స్టేషన్లు, ఎయిర్పోర్ట్ లు నిర్మించాడని, ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని ఆర్థిక శక్తిగా నిలిపాడని తెలిపారు. దేశం కోసం, ధర్మం కోసం రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్కరు భారతీయ జనతా పార్టీని ఆదరించాలని కోరారు. అనంతరం రామలింగేశ్వర స్వామి సన్నిధిలో వెలసిన కల్ప వృక్షాలకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎగ్గని నర్సింలు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మున్నూరు రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారెడ్డిని కలిసిన ఖాజా మైనొద్దిన్

దేవరకద్ర, ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ గా నియమితులైన మాజీ మంత్రి వర్యులు, ఏఐసీసీ కార్యదర్శి జి. చిన్నారెడ్డిని అడ్డాకుల మండల కాంగ్రెస్ నాయకులు ఖాజా మైనొద్దిన్ గురువారం ప్రజా భవన్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# రుక్మపూర్ గ్రామంలో సిసిరోడ్డు పనులు ప్రారంభం



పెద్దేముల్ మండలం(ప్రజా జ్యోతి)ఫిబ్రవరి 29:పెద్దేముల్ మండలం రుక్మపూర్ గ్రామంలో గురువారం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో 5.లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులు ప్రారంభించేందుకు రుక్మాపూర్ గ్రామస్తుల ఆహ్వానం మేరకు పెద్దేముల్ సొసైటీ డైరెక్టర్ ఎస్ నారాయన్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎస్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ ఎమ్మెల్యే బయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామాలలో సిసి రోడ్లు మురుగు కాలువలునిర్మిస్తున్నామన్నారు. అలాగే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో మాట్లాడి మునుముందు రుక్మాపూర్ గ్రామానికి కావలసిన భారీ నిధులను మంజూరు చేయించి గ్రామ అభివృద్ధితోపాటు గ్రామ రూపురేఖలు మారుస్తామని తెలిపారు. అనంతరం రుక్మాపూర్ కాంగ్రెస్ నాయకులు నారాయణరెడ్డి కి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కుర్వ మల్లేశం, టి.చెంద్రప్ప,శివరాజ్, ఎస్.శ్రీనివాస్, ఎస్.సురేందర్,పెద్ద రచయ్య, చెంద్రప్ప,వీరప్ప, కె శేకర్,మహేష్, పెంటప్ప తదితరులు ఉన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసిన ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్

ధారూర్ ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి) గత ఆరు నెలల క్రితం ధారూర్ మండల కేంద్రానికి చెందిన చాకలి నరసింహులు,అలాగే ఎదే నేల 12 వ తేదిన ఇదే గ్రామానికి చెందిన కుమ్మరి బిచ్చయ్య,సెల్ ఫోన్ లు మార్కెట్ లో చోరికి గురైనట్లు ఫిర్యాదులు అందడంతో సిఇఐఆర్.సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను గుర్తించి స్వాధీనం చేసుకొని గురువారం నాడు బాధితులకు సెల్ ఫోన్ లను అందించినట్లు ధారూర్ ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.




## పరీక్షలకు హాజరైయ్యే విద్యార్థులు మానసిక ఆందోళనకు గురి కావొద్దు

– జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్ శంకర్



వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 29(ప్రజా జ్యోతి): ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు మానసిక ఆందోళనకు గురి కావద్దని, ప్రశాంతమైన వాతావరణం లో పరీక్షలు నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో టెలి మానస్ హెల్ప్ లైన్ నంబర్లు 14416 టోల్ ఫ్రీ నెంబర్ 1-800-891-4416 ను ప్రదర్శించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రిన్సిపల్ సెక్రటరీ ఎడ్యుకేషన్ , తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ ఇచ్చిన సూచనలన్ని ఇంటర్మీడియట్ కోర్సులు నిర్వహిస్తున్న ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ పాటించాలని అన్నారు. కళాశాలల్లో, పరీక్షా కేంద్రాల్లో ఏవైనా అనుకోని సంఘటనలు జరిగితే వెంటనే జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కార్యాలయానికి సమాచారం అందించాలన్నారు. విద్యార్థులు వత్తిడికి లోను కాకుండా ప్రిన్సిపల్స్ తగు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల వత్తిడికి లోనయ్యే విద్యార్థులు టెలిమానస్ తెలంగాణ హెల్ప్ లైన్ నెంబర్ 14416 టోల్ ఫ్రీ నెంబర్ 1-800-891-4416 నెంబర్ కు ఫోన్ చేసి మానసిక వైద్య నిపుణుల ద్వారా తగు సూచనలు పొంది ఆందోళన చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన బిసిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు యం రమేష్ మహారాజ్



బషీరాబాద్ ఫిబ్రవరి 29 ప్రజా జ్యోతి రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యుడుగా నియమితులైన బిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు యం ,రమేష్ మహారాజ్ ,ఆర్థిక సంఘం చైర్మన్ రాజయ్య గురువారం రోజు హైదరాబాద్ లో సచివాలయంలో ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లును, కలిశారు వారి వెంట కమిషనర్ స్మిత సబర్వాల్, ఆర్థిక సంఘం సభ్యులు, ఉన్నతాధికారులు, ఈ సందర్భంలో పలు ముఖ్యమైన అంశాలను చర్చించడం జరిగింది

## మార్చి 1 న మాదిగ అమరవీరులను స్మరిస్తూ వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున సంస్మరణ కార్యక్రమాలు చేయాలి

– ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రవిన్ మాదిగ



బషీరాబాద్ ఫిబ్రవరి 29 ప్రజా జ్యోతి ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ చట్టబద్ధ సాధన కోసం జరిగిన పోరాటంలో అసువులు బాసిన వీరులను స్మరించుకోవడం మన బాధ్యత అందుకోసం ప్రతి సంవత్సరం మార్చి 1న అమరవీరుల సంస్మరణ రోజుగా పాటిస్తూ సంస్మరణ సభలు నిర్వహిస్తూ వారికి నివాళులు అర్పిస్తున్నాం అదే విధంగా ఈ మార్చ్ ఒకటి తేదీన కూడా మనం మన పోరాటంలో నేలకొరిగిన వీరులను తలచుకుంటూ వారి త్యాగాలను ఎత్తిపడుతూ మాదిగ అమరవీరుల సంస్మరణ సభలను అన్ని జిల్లా మండల కేంద్రాల్లో మరి యు అన్ని గ్రామాల్లో అలాగే ప్రతి విద్య సంస్థలో పెద్ద ఎత్తున నిర్వహించాలి మాదిగ మరియు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించాలి వారి త్యాగాలను గుర్తు చేసుకొని వారి ఉద్యమ స్పూర్తిని మది నిండా తలుచుకొని ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు పోరాడుతామని జాతి యావత్తు ప్రతిజ్ఞ చేయాలి అందుకోసం ఇప్పటినుండి సిద్ధపడాలని ఎమ్మార్పీఎస్ మరియు అన్ని అనుబంధ సంఘాల బాధితులకు గుర్తు చేస్తున్నాము అని అన్నారు.

## పిల్లలు ఎత్తుకొని వెళ్లే గ్యాంగులు వస్తున్నారనే ప్రచారం అవాస్తవం

– జిల్లా ఎస్పీ ఎన్ కోటిరెడ్డి



వికారాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 29(ప్రజా జ్యోతి): జిల్లాలో పిల్లలను ఎత్తుకొని వెళ్లే గ్యాంగ్ లు వస్తున్నారు అని సోషల్ మీడియా లో జరుగుతున్న ప్రచారం లో ఎలాంటి నిజం లేదని వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి తెలిపారు. జిల్లా ప్రజలు భయభ్రాంతులకు గురిచేసే విధమైన మెసేజ్ లు, వీడియో లు సోషల్ మీడియా లో ఎవరు పెట్టవద్దని సూచించారు , ఎవరైనా అనుమానస్పదమైన వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సంప్రదిస్తే పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దయచేసి అమాయకమైన వ్యక్తులను ఎవ్వరు కూడా ఇబ్బంది పెట్టవద్దు అని అన్నారు, ఏదైనా సమాచారం ఉంటే పోలీస్ అధికారులకు తెలియజేయటానికి డైల్ 100 గాని జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670056 కు గాని సంప్రదించాలని తెలిపారు. రాత్రి, పగలు అనకుండా పోలీస్ అధికారులు 24 గంటలు అందుబాటులో ఉంటారని జిల్లా ఎస్పీ సంద్యాల కోటి రెడ్డి తెలియజేశారు.

## నీళ్లపల్లి గ్రామంలో సీసీరోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేష్ మహారాజు



బషీరాబాద్ ఫిబ్రవరి 29 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండలం నీళ్లపల్లి గ్రామానికీ ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా సిసి రోడ్స్ తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర రెడ్డి మంజూరు చేయడం జరిగింది ఇట్టి పనులు గురువారం రోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యెన్ వెంకటేష్ మహారాజ్ పూజ చేసి పనులు ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారంగా 6 గ్యారంటీల స్కీం ల ద్వారా ప్రతి నిరుపేదకు అందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షాన్ని అన్నారు. మరియు ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డి ద్వారా బషీరాబాద్ మండలంలో ప్రతి గ్రామ పంచాయతీకీ అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నరేష్ శ్రీనివాస్ కాంగ్రెస్ కార్యకర్తలు సీనియర్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్సీ పై ఉచిత అవగాహన సదస్సు



**వికారాబాద్ ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి)** వికారాబాద్ పట్టణ కేంద్రంలోని గురు రాఘవేంద్ర స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఆదివారం (03-03-2024)డీఎస్సీ పై ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ ఎం,కోటయ్య తెలిపారు. ఈ అవగాహన సదస్సు 03:03:2024 ఉదయం 9:30 నిమిషాలకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉచిత అవగాహన సదస్సుకు రెండు తెలుగు రాష్ట్రాల్లోని అగ్రశేణి అధ్యాపకులైన నల్గొండ రమేష్(పిఐఈ) మధు(జీకే) సత్య రమేష్(తెలుగు)(శ్రీ అల్లం శ్రీనివాస్(సైకాలజీ)గార్లు అవగాహన కల్పిస్తారని ఆయన తెలిపారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఉచిత అవగాహన సదస్సును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 9849773134,7989630081 ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని పేర్కొన్నారు. గురు రాఘవేంద్ర స్టడీ సర్కిల్,సిద్దార్థ, గౌతమి జూనియర్ కళాశాలల మధ్యలో విద్యానగర్ వికారాబాద్ లో కలదని ఆయన తెలిపారు.

## రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడి నియమితులైన చిన్నారెడ్డిని బొకే అందజేసి సన్మానించిన మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి



**కొత్తూరు ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా నియమితులైన జి.చిన్నారెడ్డిని బొకే అందజేసి శాలువాతో మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పార్టీలో ఎంతో సీనియర్ నాయకులని ఎంతో రాజకీయ భవిష్యత్తుతో రాజకీయాల్లో రాణిస్తూ పార్టీకి ఎల్లవేళలా అండదండలు అందించిన నాయకులని ఆయన కొనియాడారు.

## దర్గా ఉర్దూ మీడియం పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్




**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి29 (ప్రజాజ్యోతి):** జెడ్ పి హెచ్ ఎస్ దర్గా హుస్సేన్ షావలి ఉర్దూ మీడియం పాఠశాలలో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొని ప్రదర్శనలు వీక్షిస్తున్న జిల్లా విద్యాధికారి సుశీ%శీ%ధర్ సార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉర్దూ మీడియం పాఠశాలలో కూడా సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థులు దీనిని ఉపయోగించుకొని నేర్చుకొని అవగాహన చేసుకుని నిత్యజీవితంలో సైన్స్ ను ఉపయోగించుకోవాలని కోరినారు అదే విధంగా ప్రకృతి సమతుల్యతను కాపాడాలని సమాజంలో ఏర్పడే సమస్యల కోసం సమాధానం వెతకడానికి ప్రయోగాలు తోడ్పడాలని విద్యార్థులకు ఇప్పటినుండే సమస్య సాధన దిశగా కృషి చేసేలా ప్రోత్సహించాలని వారి వెంబడి ఉండి ఉపాధ్యాయులు నిరంతరం వారి అభ్యున్నతికి కృషి చేయాలని.కోరినారు . ఈ ప్రదర్శనలో ఎం ఈ ఓ వెంకటయ్య శేరిలింగంపల్లి వారు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత కావాలని సైన్స్ ప్రదర్శన వీక్షించి వాటిని మనసులో ఉంచుకోవాలని తద్వారా పరీక్షలలో సమాధానాలు తేలికగా రాయ గలుగుతారని సూచించారు. కాంప్లెక్స్ హెచ్ ఎం తాజ్ బాబు మాట్లాడుతూ కింది తరగతిలోనే జీవశాస్త్రం పట్ల అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరం అని ఇక్కడి విద్యార్థులకు బాగా అవగాహన కలిగిందని పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టి వివరించగలిగారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తుకు ఉపయోగపడేలా ఉండాలని చెట్లను పెంచాలని ప్రకృతిని కాపాడాలని తెలిపినారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆయేషా మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి సహకరించిన సోల్వెన్ గీతా సింఘు సౌమ్య రాస్తోగి వారి బృందానికి కి ఐఎల్పి సంస్థల నుండి విచ్చేసినటువంటి మన్మోహన్ అర్చన కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.ఎందుకనగా మీరు అందించే ప్రతి సహాయం విద్యార్థులకు నేరుగా అందుతుంది కనుక ఆ విద్యార్థి బాగుపడితే అతను ఒక్కడే బాగుపడక అతను కుటుంబము సమాజము అందరూ బాగుపడతారని కాబట్టి మీ సహాయము సత్ఫలితాన్ని ఇస్తుందని,తెలుపుతూ మరీ వెనకబడిన విద్యార్థుల పైన మాకు సహాయం అందించినందుకు మేము సదా కృతజ్ఞతలుగా ఉంటామని పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపినారు ఈ కార్యక్రమంలో ఏఎమోఓ జావిద్ కుతుబ్ అహ్మద్ అశోక్ సమీర్ కిశోర్ పాల్గొన్నారు.

## శ్రీ గంగ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ప్రతిష్ట మహోత్సవం

### - నాలుగో రోజు నూతన విగ్రహాల ఊరేగింపు నవగ్రహా వాస్తు హోమాలు





**కీసర. ఫిబ్రవరి.29(ప్రజా జ్యోతి)** శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో గల శ్రీ గంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారి ప్రతిష్ట మహోత్సవం నాలుగో రోజు గురువారం స్వామి వారి ప్రతిష్ట మహోత్సవంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి , మాజీ మంత్రి /ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సతీమణి పాల్గొన్నారు. వీరికి ఆలయ ఫౌండర్ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరి , వేదపండితుల తో కలిసి పూర్ణకుంభం తో స్వాగతం పలికారు మొదట శ్రీ స్వామి వారి దర్శనమనంతరం చండీ హోమం పూర్ణాహుతి లో పాల్గొన్నారు. స్వామివారి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలు స్వామివారి చిత్రపటంతో ఘనంగా ఆశీర్వచనం అందజేశారు . అనంతరం నూతనంగా నిర్మించినటువంటి శ్రీ గంగా భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయాన్ని పరిశీలించారు. గురువారం ఉదయం నూతన విగ్రహాలను చీర్యాల గ్రామం లో ఊరేగింపు, పుష్పదివాసం, నవగ్రహ హోమాలు ,వాస్తు హోమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్ ,కీసర మండలం ఎంపీపీ ఇందిరా లక్ష్మీనారాయణ, నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## వివాహ వేడుకలకు హాజరైన సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి ఆహ్వానం మేరకు గురువారం బేగంపేట్ ప్యాలస్ లో వారి మేనకోడలు వైష్ణవి సంపత్ ల వివాహ మహోత్సవానికి హాజరై వధువరులకు శుభాకాంక్షలు తెలియజేసిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ కార్యక్రమంలో ఏ, బి బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, తూము వేణు, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్, మేకల రమేష్, మహేష్ యాదవ్, కుక్కల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, టోచర్, నర్సింగ్ రావు, బేగంపేట్ రమేష్, జైపాల్, నరసింహ యాదవ్, ఎండీ పార్వీజ్, అక్తర్, జాన్ అబ్రహం, కుక్కల రాజు ముదిరాజ్, సూరజ్ తివారి, వర్కింగ్ ప్రెసిడెంట్స్ గోవింద్ గౌడ్, రాము, పవన్, జిబిన్, యూత్ ప్రెసిడెంట్ భరత్, రేణుక, మారుతి, షాలిని, అరుణ్ గౌడ్, సురేష్ మరియు పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.

## పది'లో మంచి ఉత్తీర్ణత సాధించాలి

### - కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి) :** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డులో గల జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో అల్లూరి సీతారామరాజు జ్ఞాపకార్థం గురువారం క్షత్రియ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థిని, విద్యార్థులకు 92 మందికి ఎగ్జామ్ ప్యాడ్, జామెంట్రీ బాక్స్, పెన్నులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి కుమార్ తో కలిసి డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల జీవితానికి మూలస్తంభం లాంటిదని పట్టుదల క్రమశిక్షణ అలవర్చుకొని శ్రద్ధగా చదువుకొని పదవ తరగతిలో మంచి ఉన్నత స్థాయిలో ఉత్తీర్ణత సాధించి తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని, మంచి మార్కులతో విజయాలను అందుకోవాలని అన్నారు. విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టిన క్షత్రియ యూత్ ఫెడరేషన్ వారిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి) :** ఆల్విన్ కాలనీ డివిజన్ శంశిగుడా పరిధిలోని ఇంద్రహిల్స్ లో సీసీ రోడ్ల కొరకు గతంలో యాభై ఆరు లక్షల రూపాయల నిధులు మంజూరై, ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ మరియు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా ఇనాగ్రషన్ అయిన ఇంద్ర హిల్స్ శివాలయం జంక్షన్ సీసీ రోడ్డును కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇంద్ర హిల్స్ శివాలయం జంక్షన్ సీసీ రోడ్డు విషయమై కాంట్రాక్టర్ మరియు సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగిందని అన్నారు. వారం రోజుల లోపు నిర్మాణ పనులు మొదలుపెట్టి, జంక్షన్ రోడ్డు పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేస్తామని అన్నారు. నిర్మాణ పనులు పూర్తయిన తరువాత వాహనదారులు మరియు కాలనీ వాసులు ఇబ్బంది పడకుండా ప్రయాణం సాఫీగా చేయవచ్చని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, వెంకట్ నాయక్, యం.రాజు, యాదగిరి, పద్మయ్య, అనిమేష్, కళ్యాణ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భాస్కర్‌లా కాలేజ్ నూతన ప్రిన్సిపల్‌గా డాక్టర్ ఎస్ వెంకటశ్రీకాంత్

– ప్రిన్సిపాల్‌ను సన్మానించి ఘన స్వాగతం పలికిన విద్యార్థులు



**చేవెళ్ల ఫిబ్రవరి 29(ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల పరిధిలోని భాస్కర్ లా కాలేజ్ కి నూతన ప్రిన్సిపల్ గా డాక్టర్ ఎస్. వెంకట శ్రీకాంత్ గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. కాలేజ్ విద్యార్థులు ప్రిన్సిపాల్ ని శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. గత పది సంవత్సరాల నుండి భాస్కర లా కాలేజ్ డాక్టర్ ఎం. బెంజి మెన్ ప్రిన్సిపల్ గా విధులు నిర్వర్తించారు. ఇప్పుడు తన స్థానంలో ఎస్ వెంకట శ్రీకాంత్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ.. కాలేజ్ లో జరిగే ప్రోగ్రామ్స్ గురించి జైల్ విజిట్స్ గురించి విద్యార్థులతో డిస్కస్ చేశారు. విద్యార్థుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు భవాని, శ్రీశైలం, శేఖర్, ఉజ్వల, తెలుగు శ్రీనివాస్, సురేష్, సీతారామరాజు, సురేష్ రెడ్డి, పురుషోత్తం, సాయి కుమార్, ఫణి దీప్తి పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

– వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్






**నందిగామ, ఫిబ్రవరి 29(ప్రజాజ్యోతి):** షాద్ నగర్ మున్సిపాలిటీ 28వ వార్డు గాంధీనగర్ కాలనీలో కృష్ణవేణి పాఠశాలలో వీడుకొలు సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ గారు మాట్లాడుతూ విద్యార్థులందరు క్రమశిక్షణతో చదవాలని సూచించారు. క్రమశిక్షణ కలిగి ఉన్న వ్యక్తులకే ఎక్కువ అవకాశాలు లభిస్తాయని విన్నపించారు. ఎక్కడికి వెళ్లిన మనకు విద్య నేర్పిన గురువులను మరువకూడదని చెప్పారు. భారతీయ సంప్రదాయాలలో తల్లిదండ్రుల తర్వాత అత్యంత పూజానీయంగా భావించే వ్యక్తి గురువు అని అన్నారు. విద్యార్థులందరు కూడా ఉన్నత విద్యను అభ్యశించి తాము అనుకున్న లక్ష్యాలను చేరాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు యుగంధర్, మాలగారి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు రఫత్ సుల్తానా,నవీన్,మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రొ కబడ్డీ లీగ్ పదో సీజన్ ఫైనల్లోకి పుణెరి పల్టాన్

– సెమీస్‌లో పట్నా పైరేట్స్‌పై 37–21తో గెలుపు




**హైదరాబాద్, ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి) :** పుణెరి పల్టాన్ ప్రొ.కబడ్డీ లీగ్ పదో సీజన్ ఫైనల్లోకి ప్రవేశించింది. గచ్చిబౌలిలోని జిఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన సెమీఫైనల్లో మూడు సార్లు చాంపియన్ పట్నా పైరేట్స్‌పై పుణెరి పల్టాన్ 37–21తో ఘన విజయం సాధించింది. గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచిన పుణెరి పల్టాన్ సెమీఫైనల్లోనూ అదే జోరు చూపించింది. పుణెరి పల్టాన్ ఆటగాళ్లలో అస్లాం ఇనాందార్(7), పంకజ్ మోహిత్(7) రాణించారు. పట్నా పైరేట్స్ తరఫున సచిన్(5), మంజిత్(4) మెరిసినా.. ఆ జట్టుకు పరాజయం తప్పలేదు. ప్రొ.కబడ్డీ లీగ్‌లో రెండోసారి టైటిల్ పోరుకు చేరుకున్న పుణెరి పల్టాన్.. శుక్రవారం జరిగే ఫైనల్లో రెండో సెమీఫైనల్ విజేతతో తలపడనుంది.

## రామదాసు అరుణకు బెస్ట్ డిటిపి డిజైన్ అవార్డు

– రవీంద్రభారతిలో స్పీకర్ చేతుల మీదుగా ప్రదానం




**హైదరాబాద్, ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి) :** డిటిపి డిజైన్ బెస్ట్ ఎక్స్ లెన్స్ అవార్డును అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా అందుకున్న ఉత్తమ డిటిపి డిజైనర్ రామదాసు అరుణ పలువురు అభినందించారు. ఈ మేరకు రవీంద్ర భారతిలో జరిగిన అతిథి నేషనల్ తెలుగు మంత్లీ మ్యాగజిన్ పత్రిక 10వ వార్షిక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అతిథి నేషనల్ తెలుగు మంత్లీ మ్యాగజిన్ పథకాలను పరిశీలించారు. అనంతరం ఆయన చేతుల మీదుగా అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటగా బెస్ట్ టిడిపి డిజైనర్ అవార్డు అందుకున్న అరుణను పలువురు పత్రిక యాజమాన్యాలు ప్రొఫెసర్లు యూనివర్సిటీల విసీలు ఆమెకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. చాలా సంవత్సరాలుగా చిన్న పత్రికలు, వార, పక్షపత్రికలు, మంత్లీ మ్యాగజైన్ లతో పాటు సంబంధించిన క్యాలెండర్లు డిజైన్ చేయడంలో అరుణకు ఎవరు సాటిలేరు. అరుణ టిడిపి డిజైన్ చేస్తే ఎవరు కూడా ఇది బాగాలేదని అన్న సందర్భాలు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ లేదు. టిడిపి డిజైన్ రంగంలో ఆమె సాధించిన విజయాలు ఎన్నో ఉన్నాయి. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ ప్రత్యేకంగా ఆమె సన్మానించి బెస్ట్ డిటిపి డిజైన్ అవార్డు ఆయన చేతుల మీదగా ఇవ్వడం జరిగింది. అనంతరం అరుణకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## విశాల్ మెగా మార్ట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ,రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి29 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి విలేజ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన విశాల్ మెగా మార్ట్ ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ గౌడ్, విరేశం గౌడ్, లయన్ బాబు రావు, నామాల అశోక్, వెంకట్ రెడ్డి పటేల్, శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్ , మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు యాదగిరి గౌడ్, జనార్దన్ రెడ్డి,పద్మారావు,పొడుగు రాంబాబు,రాంచందర్, శ్రీనివాసముదిరాజు, శ్రీనివాస్, రాములు, రమేష్, రమణయ్య, ఫక్రుద్దీన్, లక్ష్మణ్ యాదవ్, సుభాష్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి రిజిస్ట్రార్ కార్యాలయంలో చోరీ

– దర్యాప్తు చేపట్టిన పోలీసులు




**కూకట్ పల్లి, ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి ప్రశాంత్ నగర్ లోని రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో గురువారం తెల్లవారుజామున దొంగలు పడ్డారు. రికార్డ్ రూమ్ కి చెందిన నాలుగు గ్రిల్స్ తో పాటు రెండు తలుపులు తొలగించి దుండగులు లోనికి ప్రవేశించారు. అయితే ఈ చోరీ విషయం తెలుసుకున్న అధికారులు ఉదయం ఎనిమిది గంటలకు కూకట్ పల్లి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీమ్స్ సిబ్బందితో వివరాలు సేకరించి దర్యాప్తును ప్రారంభించారు. దీనిపై జాయింట్ సబ్ రిజిస్టర్ సతీష్ మాట్లాడుతూ సంఘటనపై పోలీసులకు సమాచారం ఇచ్చామని విచారణలో ఏమి పోయింది అన్నది తెలుస్తుందన్నారు.

## తెలంగాణ మీడియా అకాడెమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజ్



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో నూతనంగా ఎంపికైన తెలంగాణ మీడియా అకాడెమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జర్నలిస్టు సంఘం అధ్యక్షుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జర్నలిస్ట్ సమస్యలను వారి అభివృద్ధి కోసం పలు అంశాలు చర్చించారు. జర్నలిస్టులకు సంబందించిన అక్రెడేషన్ సమస్యలను, కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మీడియా మిత్రుల అందరికీ న్యాయం చేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్ట్ పై దాడులు చేస్తే సహించేది లేదని దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా జర్నలిస్టులకు మీడియా మిత్రులందరికీ అండగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట్ రెడ్డి, కుత్బుల్లాపూర్, మేడిపల్లి, ఉప్పల్ ప్రెస్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

– కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారుల సంపర్క్ అభియాన్ సమావేశం

– పాల్గొన్న బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్ మహబూబ్నగర్ పార్లమెంట్ కో కన్వీనర్ నరసింహ గౌడ్



**కొత్తూరు ఫిబ్రవరి 29(ప్రజా జ్యోతి):** దేశ ప్రధాని నరేంద్ర మోడీ పేదల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను గడపగడపకు తిరిగి ప్రజలందరికీ వివరించాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్ మహబూబ్నగర్ పార్లమెంట్ కో కన్వీనర్ నరసింహ గౌడ్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారుల సంపర్క్ అభియాన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్ మహబూబ్నగర్ పార్లమెంట్ కో కన్వీనర్ నరసింహ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం యొక్క పథకాలు కొత్తూరు మరియూ నందిగామ ఉమ్మడి మండలాల ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి చెప్పాలని వారు సూచించారు. ప్రధానమంత్రి కిసాన్ సమాన్ విధి ద్వారా 11.8 కోట్లకు పైగా రైతులకు 2.8 లక్షల కోట్లకు పైగా ఆర్థిక సాయం చేయడం జరిగింది.ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 80 కోట్ల మందికి ఉచిత రేషన్ ఇవ్వడం జరిగింది, 10 కోట్లకు పైగా ఉచిత %గ్యా+% కనెక్షన్లు జారీ మరియు 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించడం జరిగింది, మొదలైన పథకాల గురించి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు తెలియజేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంగలి రమేష్ ఓబిసి మూర్ఛ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి కొత్తూరు మండల ప్రధాన కార్యదర్శి గట్టు శివలింగం కొత్తూరు మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్ కొత్తూరు మండల్ వైస్ ప్రెసిడెంట్ బొడ్డు జగన్ గౌడ్ వైస్ ప్రెసిడెంట్ శీను ముదిరాజ్ మరియు కొత్తూరు మండలం మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ కోస్గి మల్లేష్ కొత్తూరు మండల యువమోర్చా అధ్యక్షుడు గొడుగు గణేష్ మరియు యువ మోర్చా జనరల్ సెక్రెటరీ అంబటి శ్రీశైలం రాఘవేందర్ రెడ్డి సీనియర్ నాయకుడు రాఘవేందర్ గుప్తా భూత అధ్యక్షుడు సందీప్ సింగ్ మరియు నగని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త గృహప్రవేశానికి హాజరైన ఎంపీ, ఎమ్మెల్యే



**చేవెళ్ల ఫిబ్రవరి 29(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం రావుల పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త తంగడపల్లి మల్లేష్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. అనంతరం గృహప్రవేశ కార్యక్రమానికి వచ్చిన ఎంపీ ఎమ్మెల్యేలను మల్లేష్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, రావుల పల్లి మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్ల కఠిన కారాగార జైలు శిక్ష విధించిన కోర్టు

**యాచారం, ఫిబ్రవరి 29 (ప్రజాజ్యోతి):** యాచారం పోలీస్ స్టేషన్లో కేసు నమోదైన ఓ వ్యక్తికి కోర్టు జైలు శిక్ష విధించింది. సిఐ శంకర్ కుమార్ తెలిపిన వివరాల మేరకు నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలానికి చెందిన అమ్మనబోల్ కు చెందిన బి గణేష్ (27) వృత్తిరీత్యా డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తున్నాడు. ఇటీవల కాలంలో గణేష్ పై యాచారం పోలీస్ స్టేషన్లో ఆక్సిడెంట్ కేసు నమోదు అయ్యిందని కేసు నమోదు మేరకు గురువారం ఇబ్రహీంపట్నం కోర్టు 16వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ గణేష్ కు రెండు సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, రూ. 500 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. జి అరుణకుమారి ఏపీపీ, బి వెంకటయ్య సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, బి సతీష్ పోలీస్ కానిస్టేబుల్, ఎం. విద్యాసాగర్ (సమాన్స్ డ్యూటీ) ప్రాసిక్యూషన్ తరపున పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

## షాబాద్ మండలం కేశవ గూడ గ్రామం, షాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీలు



**షాబాద్ ప్రజా జ్యోతి(29.02.2024)** కేశవ గూడ మరియు షాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ మహిళా కమిటీలు వేయడం జరిగింది ఈ కమిటీలో 1)భవాని బాలమని 2) బీర్ల భారతమ్మ 3)బీర్ల సరస్వతి 4)భవాని నందిని 5) చిన్న రామని రత్నమ్మ 6)తొట్టమీది సరిత 7) గట్టుపల్లి జయమ్మ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి బీమ్ భారత్ మరియు సురేందర్ రెడ్డి మరియు షాబాద్ మండల మహిళా అధ్యక్షురాలు పల్నాటి అశ్విని మరియు కేశవ్ గూడ కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## హెూంగార్డు ప్రవీణ్ కుటుంబానికి పోలీసుల ఆర్థిక సాయం

– సాయం అందజేసి ఔదార్యం చాటుకున్న పోలీసులు



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 29 (ప్రజాజ్యోతి):** హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు కుటుంబానికి పోలీసులు ఆర్థిక సాయం అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ సతీమణి అనారోగ్యంతో ఉంటూ ఎల్బీనగర్ ఆరెంజ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అనారోగ్యంతో ఉన్న విషయాన్ని ప్రవీణ్ పోలీస్ స్టేషన్లో ఇతర పోలీస్ సిబ్బందికి తెలియజేశారు. దీంతో ప్రవీణ్ కుటుంబానికి ఎలాగైనా ఆర్థిక చేయూతనందించాలన్న సంకల్పంతో ప్రవీణ్ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వైద్య ఖర్చులకై పోలీసులంతా కలిసి పోగుచేసిన రూ. 56 వేల ఆర్థిక సాయం పోలీసుల చేతుల మీదుగా ప్రవీణ్ కు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సైలు మారయ్య, నాగరాజు, మైబెల్లి, రామకృష్ణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## హ్యాట్రిక్ సర్కార్ లక్ష్యంగా బీజేపీ ముందడుగు

– గంధముల ఆనంద్ గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు





**మౌలాలి, ఫిబ్రవరి 29, (ప్రజాజ్యోతి):** ప్రధాని నరేంద్ర మోదీ నాయక త్వంలో బీజేపీ, కేంద్రంలో హ్యాట్రిక్ సర్కార్ లక్ష్యంగా ముందుకు వెళుతుందని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధముల ఆనంద్ గౌడ్ అన్నారు. గురువారం ఓబీసీ మల్కాజిగిరి మోర్చా ఆధ్వర్యంలో బీసీ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హజరైన ఆయన మాట్లాడుతూ...దేశంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రధాని నరేంద్ర మోదీకృషి చేస్తున్నారని తెలిపారు. ఆయోధ్యలో రామమం దిరం, బాలరాముని విగ్రహం ప్రతిష్టాపన తర్వాత తిరుగు లేని శక్తిగా బీజేపీ మారింద న్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 370 కు పైగా స్థానాలలో బీజేపీ ఎంపీ సీట్లు విజయం సాధిస్తుం దని, తెలంగాణ రాష్ట్రం లో సైతం గతంలో కన్నా అత్యధిక స్థానాలను బీజేపీ కైవసం చేసుకుం టుందని ధీమా ఆయన వ్యక్తం చేశారు. మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ మాట్లాడుతూ.. దేశంలో మళ్ళీ మోడీ పాలన రావడానికి ఉత్సా హ వంతంగా పని చేయా లని సూచించారు. ప్రధాని ని బీసీ వర్గాలు వారంద రూ సమర్ధించాలని కోరా రు. మల్కాజిగిరి పార్లమెం ట్ నియోజక వర్గంలో బీజేపీ అభ్యర్థి విజయం కోసం నాయకులు, కార్య కర్తలు సుక్షితమైన సైనికు ల్లా పని చేయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో సీనియర్ నేత గున్నాల చంద్రశేఖర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ గౌలీకర్ ఆనంద్, ఓబీసీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్య క్షుడు మంగేష్ కుమార్, ఓబీసీ మోర్చా మల్కాజిగిరి అధ్యక్షుడు చింతకుంట విఠోభా , నాయకులు జై శ్రీ రాం కిరణ్, వినయ్, ఆనంద్ గౌడ్, భాగ్యలక్ష్మి, శంకరా చారి, రాము,బండారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కుమార్తె పెళ్లికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**జగదేవపూర్, ఫిబ్రవరి29(ప్రజాజ్యోతి):** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ కూతురు త్రిష వివాహానికి జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్, గజ్వేల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కప్పర భానుప్రకాష్ రావు, ములుగు మాజీ ఎంపిపి వెంకట రాంరెడ్డి, వర్గల్ మండలం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డిలు జూబ్లీ హిల్స్ లో ఓ ప్రయి-వేటు ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహానికి హాజరై నూతన వధు వరుడిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

## బిజీ వెంకటాపూర్‌లో పౌర హక్కుల దినోత్సవం



**జగదేవపూర్, ఫిబ్రవరి29(ప్రజాజ్యోతి):** జగదేవపూర్ మండల్ పరిధిలోని బిజీ వెంకటాపూర్ గ్రామం లో గ్రామపంచాయతీ ఆఫీస్ వెంకన్నగారి ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆర్ ఐ నాగరాజ్ గారు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌర హక్కుల బాధ్యతల గురించి అవగాహన కల్పించారు అదేవిధంగా యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ మంజుల రమేష్ చెక్కల పరమేశ్వర్ ముదిరాజ్, రాజు, భాను, పరమేశ్వర్ ,కనకయ్య , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

### – బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గుజ్జరాజు



**చిన్నకోడూర్ ,ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి):** ఒకటవ తేదీన వేతనాలు చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఆచరణలతో మాత్రం మాట తప్పింది. గత ఏడాది డిసెంబర్ నెల సంబంధించి పది పాయింట్ 6.32 మంది సమగ్ర శిక్ష జనవరి ఫిబ్రవరి నెలలకు సంబంధించి 12.60 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులకు వేతనాలు అందలేదని ఈ సందర్భంగా బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గుజ్జ రాజు మాట్లాడుతూ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని మధ్యాహ్నం భోజన కార్మికులకు మూడు నెలల నుంచి వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని సూచించారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించిన వంట. చార్జీలు.కోడిగుడ్ల బిల్లులు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వాదించిన ఎమ్మెల్యే పల్లా

**చేర్యాల ప్రజాజ్యోతి :** చేర్యాల పట్టణ కేంద్రంలోని రేణుక గార్డెన్ లో జరిగిన గురువన్న పేట మాజీ ఉపసర్పంచ్ నర్సింహులు కొడుకు వివాహ వేడుకల్లో గురువారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు..ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపారు.



# నవ వధువుకు పుస్తె మట్టెలు అందజేత

### – మ్యాలక కనకయ్య ముదిరాజ్



**మర్కూక్ ఫిబ్రవరి 29(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా మ-ర్కూక్ మండల కేంద్రంలో చెందిన అన్నల్ దాస్ సురేష్ మమత కూతురు పూజ వివాహానికి పుస్తె మట్టెలు అందజేసిన మర్కూక్ మండల బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని,సంపాదనలో కొంత నిరుపేదలకు సహాయం అందిస్తే సంతోషంగా ఉంటుందని అందులో భాగంగా ఈరోజు ఒక నిరుపేద యువతి వివాహానికి నా వంతు సహాయంగా పుస్తె మట్టెలు అందజేయడం జరిగిందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగడం జరుగుతుందనిఅన్నారు ఈ కార్యక్రమంలో మర్కూక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్,సతీష్ గౌడ్,ప్రవీణ్, భాస్కర్, క్రాంతి,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ లెక్చరర్‌గా గొడుగు స్రవంతి



**తొగుట ఫిబ్రవరి29 (ప్రజా జ్యోతి ):** గురుకుల జూనియర్ లెక్చరర్ ఫలితాలలో తెలుగు సబ్జెక్ట్ లో జూనియర్ లెక్చరర్ గా లింగంపేటకు చెందిన గొడుగు నరసింహులు కుమార్తె గొడుగు స్రవంతి విజయం సాధించారు. గొడుగు నరసింహులు కుటుంబ సభ్యులందరూ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారు. వారి మొదటి అమ్మాయి జూనియర్ లెక్చరర్ గా ,రెండో అమ్మాయి పోలీస్ కానిస్టేబుల్ గా, కుమారుడు పోలీస్ కానిస్టేబుల్ గా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు .ఎంతో కాంపిటీషన్ ఉన్న ఈ రోజుల్లో ఒక ఉద్యోగం సాధించాలంటే కటోర శ్రమ చేయాలి. ఎన్నో అడ్డంకులను అధిగమించాలి. సాధించాలి చివరి ఫలితాలలో నిలవాలి అటువంటి అన్ని అడ్డంకులను స అధిగమించి వెలువడిన ఫలితాలలో ఉన్నతమైన ఉద్యోగాన్ని గొడుగు స్రవంతి సాధించడం జరిగింది. జూనియర్ లెక్చరర్ పదవి ఎంతోమంది పోటీపడ్డారు. గొడుగు స్రవంతికి మూడు ఉద్యోగాలు ఇంటర్వ్యూ వరకు వచ్చాయి. అందులో పెద్ద ఉద్యోగం ఇంటర్వ్యూలో కూడా నెగ్గి విజయం సాధించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రభుత్వ జూనియర్ కళాశాల తోగుటలో ఇంటర్ చదివి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్దిపేటలో డిగ్రీ చదివి ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ చదివి అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉద్యోగం సాధించినందుకు గొడుగు స్రవంతిని తొగుట ప్రభుత్వ జూనియర్ కళాశాల, పూర్వ విద్యార్థిఅయిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు శుభాకాంక్షలు శుభాభినందనలు తెలియజేశారు. ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివే వారు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించే అవకాశం ఉంటుంది

## చెరుకు శ్రీనివాస్ రెడ్డి పై విమర్శలు చేయడం సరికాదు



**తొగుట ఫిబ్రవరి 29 (ప్రజాజ్యోతి):** తొగుట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు తిమ్మాపూర్ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పైన చేసిన విమర్శలను ఖండించారు, స్పెషల్ డెవలప్మెంట్ నిధులు రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాలకు 10 కోట్ల చొప్పున మొత్తం 1190 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనుల నిమిత్తం విడుదల చేసిందని వాటిని జిల్లా ఇన్చార్జిమంత్రులకు అప్పగించి ఆయా నియోజకవర్గాల్లో అవసరమైన పనులకు కేటాయించే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వం జీవో ద్వారా కల్పించిందని అట్టి జీవో ప్రకారమే దుబ్బాక నియోజకవర్గం లోని వివిధ మండలాలకు అవసరమైన మేర జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ నిధులను మంజూరు చేశారని తెలిపారు. ఇట్టి నిధులలో ప్రభుత్వం జీవోలో నిర్దేశించిన మే-రకు పాఠశాలలు కళాశాలలలో మౌలిక వసతులు మరియు తాగునీటికి,ప్రభుత్వ కార్యాలయాల మ-రమ్మత్తులకు నిధులు కేటాయించడం జరిగిందని, ఎక్కడ కూడా నిబంధనల ఉల్లంఘన జరగలేదని ముందు ఎంపీటీసీ అవగాహన పెంచుకొని పూర్తిస్థాయిలో జీవో కాపీలను చదువుకుని మాట్లాడాలని సూచించారు. దుబ్బాక నియోజకవర్గం లో ఈ 10 సంవత్సరాల నుంచి అభివృద్ధి పనుల కోసం ఏనాడూ నిధులను అడగని ఆనాటి ఎంపీ ప్రస్తుత ఎమ్మెల్యే ఇలా ఆయన పార్టీ నాయకులతో అనవసరమైన కేసులు వేయించడం విమర్శలు చేయించడం మానుకోవాలని చేతనైతే ప్రభుత్వం నుంచి అభివృద్ధి పనుల కోసం నిధులను తీసుకొచ్చి గ్రామాలలో మౌలిక వసతులు పెంపొందించాలని సూచించారు, ఇప్పుడు మరియు రానున్న కాలంలో కూడా దుబ్బాక నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి కోసం మా నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి అహర్నిశలు కష్టపడతారని ప్రభుత్వ కార్యక్రమాలలో ముందుండి నడిపిస్తారని అలాగే మా పార్టీ శ్రేణులు కూడా నియోజకవర్గ వ్యాప్తంగా మా ప్రభుత్వ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల్లో కచ్చితంగా పాల్గొంటారని ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం కోసం ప్రతి చోట పాల్గొంటామని ఈ సందర్భంగా తెలియజేశారు, తిమ్మాపూర్ ఎంపీటీసీ గ్రామం పక్కన ఉన్న చింతమడక మాచాపూర్ సీతారాం పల్లి గ్రామాలకు ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయలు కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన రోజు పక్కనే ఉన్న మా దుబ్బాక నియోజకవర్గం ప్రజలకు ఎందుకు ఇవ్వడం లేదని హైకోర్టులో కేసు వేసి ఉంటే మేము కూడా సపోర్ట్ చేసేవాళ్ళమని కానీ అవేవీ పట్టించుకోకుండా ఈరోజు హరీష్ రావు మరియు కొత్త ప్రభాకర్ రెడ్డి పనికిరాని పసలేని కేసులు వేసి తాము పబ్లిసిటీ పొందాలని అనుకుంటున్నారని ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలని లేనిపక్షంలో దుబ్బాక నియోజకవర్గం ప్రజల చేతిలో పరాభవం తప్పదని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో మండల ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి మాజీ ఎంపీపీ గంట రేణుక రవీందర్ మాజీ సర్పంచులు బుర్ర నర్సింహులు కొంగర నరసింహులు మరియు జిల్లా నాయకులు ఏన్నం భూపాల్ రెడ్డి, శీనాకర్ రెడ్డి మండల సిసిఎల్ అధ్యక్షులు లింగాల కృష్ణ ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బాలమల్లు పబ్బతి మల్లారెడ్డి కాసర్ల నర్సింలు కొండల్ రెడ్డి అంజిరెడ్డి మల్లేశం ఉప్పలయ్య గౌరుల యాదయ్య కనికి స్వామి నరసింహారెడ్డి విష్ణు యాదగిరి గౌడ్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించాలి

– అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి





**దౌల్తాబాద్ రాయపోల్ 29 ఫిబ్రవరి ప్రజా జ్యోతి** గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులు పంచాయతీ కార్యదర్శులు చిత్తశుద్ధితో పనులు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కృషి చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం దౌలతాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వివిధ శాఖ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించి నువ్వేం పెట్టుకుంటే పెట్టుకున్న కృషి చేస్తే ప్రజల సమస్యలు తీరుతాయన్నారు గ్రామాల్లో ముఖ్యంగా మంచినీటి ఇద్దరు లేకుండా అప్రమత్తంగా ఉ ండాలన్నారు విద్యుత్ సమస్యలు లేకుండా కృషి చేయాలని మంచి నీటిని వృధా చేయకుండా పంచాయతీ కార్యదర్శులపై ఉందన్నారు. గ్రామాల్లో పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించే విధంగా ఆ శాఖల అధికారులను ఆదేశించారు అధికారులు సమయపాలన పాటించి గ్రామాల్లో విధులు నిర్వహించాలని. నిర్లక్ష్యంగా వివరిస్తే సహించే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు కార్యక్రమంలో ఎంపీపీ సంధ్య రవీందర్ జెడ్పిటిసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్ జిల్లా కో ఆప్షన్ సభ్యులు రైముద్దీన్ మండల సొసైటీ చైర్మన్ వెంకట్ రెడ్డి వైస్ చైర్మన్ పాల రవీందర్ గౌడ్ కో ఆప్షన్ సభ్యులు అహ్మద్ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బండారు దేవేందర్ ఎంపీడీవో తాసిల్దార్ సుజాత మండల విద్యాధికారి నర్సమ్మ ఆ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజులు చేసిన ఘనత కెసిఆర్ దే

– మల్లన్న సాగర్ రైతులకు జీవనాధారం

– మండు టెండలో అలుగు పారుతున్న చెరువులు.

– సహకార బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

– దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**రాయపోల్ ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి)** రైతును రాజును చేసిన ఘనత తెలంగాణ ఉద్యమ నేత కేసిఆర్ కి దక్కుతుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం దౌల్తాబాద్ లో నాబార్డ్ సాయంతో 30 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని. డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలయంలో దౌల్తాబాద్ రాయపోల్ మండలాల్లో అనేకంగా కరువు ఉండేదని. కరువును శాశ్వతంగా తొలగించేందుకు సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మల్లన్న సాగర్ కొండపోచమ్మ ప్రాజెక్టు కాలువల ద్వారా చెరువుల నింపి రైతులకు సాగునీరు అందిస్తున్న ఘనత కెసిఆర్ కే దక్కిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై అవగాహన లేని నాయకులు కెసిఆర్ పై అసత్య ఆరోపణలు చేయడం సిగ్గు చేటు అన్నారు. కొండపోచమ్మ ప్రాజెక్టు ద్వారా దుబ్బాక నియోజకవర్గం లో లక్ష 32 ఎకరాలకు సాగునీరు అందించడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. దౌల్తాబాద్ లో నిర్మించిన పి ఎస్ సి ఎస్ భవనం ఎంతో అద్భుతంగా నిర్మించారని. ఆయన పాలకవర్గాన్ని అభినందించారు రైతులు కూడా సహకార సంఘాన్ని వినియోగించుకొని సకాలంలో రుణాలు పొంది ఎరువులు విత్తనాలు తీసుకొని వ్యవసాయపరంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ వెంకటరెడ్డి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య. ఎంపీపీ సంధ్యా రవీందర్. జడ్పిటిసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్. రాయపోల్ జడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి. సొసైటీ వైస్ చైర్మన్ పాల రవీందర్ గౌడ్. జిల్లా కోఆప్షన్ సభ్యులు రైముద్దీన్. మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్ . సొసైటీ సీఈవో మల్లేశం తో పాటు పాలకవర్గ డైరెక్టర్లు రెండు మండలాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజరాజేశ్వర విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**రాయపోల్. ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి)** రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో శ్రీ రాజరాజేశ్వరి సమేత రాజరాజేశ్వర విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభోగంగా, శాస్త్రముక్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. అత్యంత సుందరంగా నిర్మించిన ఆలయంలో నాలుగు రోజులపాటు వేదమంత్రాలు చరణాలతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. గురువారం ప్రతిష్ట సందర్భంగా ఉదయం 7.30 గంటలకు అవాయిత దేవత పూజ గుర్త సంస్కారం. 10.11 నిమిషాలకు మేష లగ్న పుష్కరాంశమున యంత్ర ప్రతిష్ట మరియు విగ్రహ స్థాపనము, ప్రాణ ప్రతిష్ట కళ్యాణము, నేత్రోనిలనము, బలి ప్రధానము, పూర్ణాహుతి, ప్రతిష్ట దేవతలకు అభిషేకము అలంకారము వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

# సమయపాలన పాటించని ఐకెపి సిబ్బంది



**రాయపోల్ ఫిబ్రవరి 29 (ప్రజాజ్యోతి).** రాయపోల్ మండల కేంద్రం రాయపోల్ మహిళా సమైక్య భవన సిబ్బంది సమయపాలన పాటించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం 10 గంటలకు రావాల్సిన ఐకేపీ సిబ్బంది. దాదాపు 12 దాటిన కార్యాలయానికి రాకపోవడంతో మహిళ సంఘ సభ్యులు వివిధ అవసరాల నిమిత్తం వచ్చే మహిళలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు ఉండాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మధ్యాహ్నం కావస్తున్న ఐకెపి కార్యాలయ తాళాలు మాత్రం తీయలేదు. సమయపాలన పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

– ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్



**రాయపోల్ ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి).** రాయపోల్ మండలంలో వచ్చే నెల 3 వ తేదీ నుంచి నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రం రాయపోల్ ఎంపీడీవో కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 0–5 సంవత్సరాల వయస్సు ఉన్న చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మహారాజు మాట్లాడుతూ 15 బృందాలుగా ఏర్పడి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. 4,5 తేదీల్లో ప్రతి ఇంటిని సందర్శించి వేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని వంద శాతం విజయవంత అయ్యేలా సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బేగంపేట ఎంపీటీసీ వెంకటయ్య, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు దాటుతున్న వ్యక్తినీ డీ కొన్న డీసీఎం

– తీవ్ర గాయాలు పరిస్థితి విషమం

**మనోహరబాద్ ఫిబ్రవరి 29 ( ప్రజా జ్యోతి )** వ్యక్తి రోడ్డు దాటుతుండగా డీసీఎం డీ కొనడంతో వ్యక్తి కి తీవ్ర గాయాలు అయి ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్టు స్థానికులు తెలిపారు. వివరాల ప్రకారం కొండాపూర్ గ్రామానికి చెందిన చీర్ల శేకర్ మనోహరబాద్ కు పని నిమిత్తం వెళ్లి వస్తుండగా రోడ్డు దాటే సమయంలో తూప్రాన్ నుండి మేడ్చల్ వైపు వేగంగా వెళ్తున్న డీసీఎం ఏపీ 28 టిడి 2620 నంబర్ గల వాహనం డీ కొనడంతో వ్యక్తి కి తీవ్ర గాయాలు అయ్యాయి గమనించిన స్థానికులు తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించిగా పరిస్థితి విషమించడంతో తో గాంధీ ఆసుపత్రికి తరలించరూ.



## మల్లన్న సాగర్ కొండ పోచమ్మ ప్రాజెక్టు ద్వారా

# కేసీఆర్ చొరవతోస్వ రాష్ట్రంలో రైతుల అభివృద్ధి

- దుబ్బాక నియోజకవర్గంలో మల్లన్న సాగర్ ద్వారా

దౌల్తాబాద్ రాయపోల్ మండలాల్లో చెరువులోకి నీళ్లు

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**రాయపోల్ ఫిబ్రవరి 29 ప్రజా జ్యోతి** తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమం.జరిగిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో ఆకుపచ్చ తెలంగాణ కోసం ప్రాజెక్టు ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు..ఉత్తర తెలంగాణకు గుండెకాయ లాంటి ప్రాజెక్టు మీద కాంగ్రెస్ నాయకులు అవినీతి ఆరోపణలు చేయడం హేయనీయమన్నారు.నేడు యాసంగి పంట పొలాలు ఎండిపోతున్నాయని, రాజకీయాలు పక్కన పెట్టి సాగునీళ్లు అందించి రైతులను ఆదుకునే ప్రయత్నం చేయాలన్నారు..కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో వాస్తవాలను ప్రజలకు వివరించడానికే మెడిగడ్డ. పర్యటన చేయడం జరుగుతుందన్నారు..దేశానికి పట్టుకొమ్మలు పల్లె సీమలని ఆనాడు మహాత్మా గాంధీ చెప్పిన నినాదాన్ని నేడు కేసీఆర్ నిజం చేశారన్నారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా నూతన పంచాయతీ రాజ్ చట్టం తీసుకువొచ్చిన కేసీఆర్ వాటికి ప్రత్యేక నిధులు కేటాయించి వాటి బలోపేతం కోసం కృషి చేయడం జరిగిందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ కాకతీయ ద్వారా చెరువు కుంటలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. సాగునీటి సౌకర్యం, 24గంటల కరెంట్, రైతు బంధు, రైతు బీమా పథకాలతో గ్రామాల్లో పచ్చని పంట పొలాలతో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడిందన్నారు. పొద్దు తిరుగుడు ధాన్యం ను తొగుట వ్యవసాయ మార్కెట్ కు తీసుకువొచ్చి మద్దతు ధర రూ.6760 పొందాలని రైతులకు సూచించారు.. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మార్కుపెడ్ డీఎం క్రాంతి, సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్ కె హరికృష్ణా రెడ్డి, కుర్మ యాదగిరి, తహసీల్దార్ శ్రీకాంత్, మార్కెట్ కార్యదర్శి స్వామి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కో అప్షన్ సభ్యులు ఎండీ కలీమోద్దీన్, ఎంపీటీసీలు సుతారి లలిత రమేష్, వేల్పుల స్వామి, మండల యూత్ అధ్యక్షుడు మాదాసు అరుణ్ కుమార్, నాయకులు సిరినేని గోవర్ధన్ రెడ్డి, దోమల కొమురయ్య, కంది రాంరెడ్డి, చిలువేరి మల్లారెడ్డి, ఎం చంద్రారెడ్డి, బక్క కనకయ్య, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, బోధనం కనకయ్య, మంగ నర్సింహులు, శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పోచయ్య, భిక్షపతి, అనిల్, అశోక్, వెంకట్, సుభాష్, బాలరాజు, బైరా గౌడ్, ఎల్లం, పులి రాజు, రమేష్ గౌడ్, నర్సింహులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

# భగలాముఖి అమ్మవారి సేవలో ఎమ్మెల్యే హరీష్ రావు





**శివంపేట ప్రజాజ్యోతి :**శివంపేట్ మండలంలో జరిగే శ్రీ బగళాముఖి అమ్మ వారి ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా గురువారం శ్రీ భగలాముఖి అమ్మవారి సేవలో పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే హరీష్ రావు,ఈ సంధర్భంగా ఎమ్మెల్యే హరీష్ రావుకి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించిన జడ్పిటిసి మహేష్ గుప్తా, ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ అవరోధాలు తొలగించి సుఖ సంతోషాలు అందించే శ్రీ భగలాముఖి అమ్మవారి దర్శించుకోవడం సంతోషంగా ఉంది అన్నారు,ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మహేష్ గుప్తా,రమణ గౌడ్,పత్రాల పత్రాలు శ్రీనివాస్ గౌడ్,రాజీపేట వెంకటేశం,యాదగిరి,పోచ గౌడ్,బాసంపల్లి రాములు గౌడ్,వంజరి కొండల్, తదితరులు ఉన్నారు,

# ఉపాధి పనులపై కో-ఆర్డినేషన్ మీటింగ్

**కొడిమ్యాల,ఫిబ్రవరి 29,(ప్రజాజ్యోతి): మండలంలో**ని 24 గ్రామ పంచాయతీల్లో 2022-23 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి హామీ పనులపై మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం రోజున సోషల్ ఆడిట్ కో-ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు.మండలంలో ఉపాధి పనులకు గాను కూలీలకు రూ.4,28,82,734 ఖర్చు చేసినట్లు చెప్పారు.కార్యక్రమంలో సోషల్ ఆడిట్ ఎస్ఆర్పి తిరుపతి బృందం,ఎంపీడీవో స్వరూప,జెడ్పిటిసి పునుగొటి ప్రశాంతి,డివివో చిన్నయ్య,అంబర్స్మెంట్ పర్సన్ కృష్ణారెడ్డి,ఏపీవో ఈసీ టెక్నికల్ అసిస్టెంట్,గ్రామపంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# బగలాముఖి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

- డిసిసి ఆంజనేయులు గౌడ్





**శివంపేట ప్రజాజ్యోతి :**శివంపేట్ మండలంలో జరిగే శ్రీ బగళాముఖి అమ్మ వారి ప్రథమ వార్షికోత్సవంలో ఎమ్మెల్సీ %ు% టీపిసిసీ కార్యనిర్వహక అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంధర్భంగా మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,,, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కు ఘన స్వాగతం పలికి సత్కరించారు,వారు మాట్లాడుతూ హిందూ సోదరులు పవిత్రంగా కొలుచుకుని దేవతలలో బగళాముఖి ముఖ్యమైన దేవత అన్నారు. బగళాముఖి అమ్మ వారిని ఆరాధించడం ద్వారా సకల కష్టాలు తొలుగుతాయని భక్తుల నమ్ముతారని అన్నారు.అంతటి విశిష్టత కలిగిన అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఆ అమ్మవారి దయతో ప్రజల సకలకష్టాలు తొలగి ఆనందంగా వుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శివంపెట్ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,జెడ్పిటిసి మహేష్ గుప్తా,మాజీ జడ్పిటిసి లక్ష్మికాంతం కాంగ్రెస్ సీనియర్ నాయకులు బసంపల్లి శ్రీనివాస్,రమేష్ గౌడ్,పత్రాల శ్రీనివాస్ గౌడ్,కొడకాంచి శ్రీనివాస్ గౌడ్,వేంకట్ రెడ్డి,యాదగిరి,రాజీపేట వెంకటేశం,శివంపెట్ మండల యుత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింహ చారి,శివంపేట్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుపతి,యుత్ కాంగ్రెస్ ఎన్ఎస్ యుఐ నాయకులు భక్తులు పాల్గొనారు.

## అభివృద్దే లక్ష్యంగా దేశాన్ని పరిపాలిస్తున్న

# బిజెపి ప్రభుత్వం: పాలమూర్ మోదీ బండారి శాంతికుమార్



**మహబూబ్ నగర్ ఫిబ్రవరి 29 ( ప్రజా జ్యోతి బ్యూరో )** ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనలో భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని పాలమూర్ మోదీ, బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ అన్నారు. దేశాన్ని అభివృద్ధి చెయ్యాలనే బలమైన సంకల్పం నరేంద్రమోదీకి ఉన్నందుకే దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందని ఆయన తెలిపారు. దేశ ప్రజల ఆశయాలైన అయోధ్యలో రామమందిరం నిర్మాణం, జమ్మూ %ు% కాశ్మీర్ కు వర్తించే 370 అధికరణ రద్దుతో బిజెపి ప్రభుత్వం దేశ ప్రజల హృదయాలను గెలుచుకుందని పాలమూర్ మోదీ స్పష్టం చేశారు. రోడ్లు, రైల్వే, విమాన రంగాలలో మోదీ ప్రభుత్వం సాధించిన ఘనతలు అద్భుతమని శాంతికుమార్ కొనియాడారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రజల లక్ష్యాలకు, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని అందుకే దేశంలోని ప్రజలంతా మరొకసారి బిజెపిని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని శాంతికుమార్ పేర్కొన్నారు.

# 'కల్యాణలక్ష్మి' చెక్కుల పంపిణీ

**కథలాపూర్, ఫిబ్రవరి 29(ప్రజాజ్యోతి):** కథలాపూర్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఎంపీపీ జవ్వాజి రేవతి, జెడ్పీటీసీ నాగం భూమయ్య కలిసి కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. కథలాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 59 మంది లబ్దిదారులకు రూ. 59,65,844 విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కిరణ్ రావు, ఎంపిటిసిలు బొడ్డు బాలు, పులి శిరీష హరిప్రసాద్, దొప్పల హైమవతి జలంధర్, మల్యాల రమేష్, అధికారులు ఎమ్మార్వో ముంతాబిజొద్దీన్ తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

